తొలగిన పొదలు, తీగలు



- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-రామారెడ్డి

విద్యుత్ స్తంభానికి తీగలు, పొదలు అల్లుకున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవటం లేదని సోమవారం నవతెలంగాణలో "కరెంటు వైర్లతో తీగల మైత్రి" శీర్షికతో కథనం ప్రచురించడంతో అధికారులు స్పందించారు. శుక్రవారం విద్యుత్ అధికారులు పొదలు, తీగలను సిబ్బందితో తొలగింపజేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి 1

శనివారం 11 ఫిబ్రవరి 2023

పిల్లలకు తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండలంలోని బర్దిపూర్ బైపాస్ రోడ్డు వద్ద ముందున్న బోర్‌వెల్ వాహనం డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో నిజామాబాద్ నుంచి డిచ్ పల్లి వైపు వస్తున్న ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు ఢీకొన్నది. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. బోర్‌వెల్ వాహనం బ్రేక్ వేయడంతో స్కూల్ బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో స్కూల్ నుంచి ఇండ్లకు వెళ్తున్న పిల్లలకు పెనుప్రమాదం తప్పినట్టయింది.

సోలార్‌తో ఆదాయం

- ఉత్పత్తి చేసిన విద్యుత్ తిరిగి విక్రయించే అవకాశం
- ఒక యూనిట్‌కు రూ.4.50 ఆదాయం
- సోలార్ ఏర్పాటుకు సబ్సిడీతో రుణాలు
- అవగాహన కల్పిస్తున్న టీఎస్ రెడ్ కో
- చిన్నచిన్న సమస్యలతో వెనకడుగు.. పరిష్కరిస్తే మరింత ఉపయోగం

నవతెలంగాణ-భిక్కనూర్

సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుతో ఇటు కరెంట్ బిల్లుల చెల్లింపుల నుంచి ఉపశమనం పొందడంతో పాటు అటు ఆదాయం పొందవచ్చు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ చార్జీల బాధల నుండి విముక్తి కల్పించేందుకు టీఎస్ రెడ్‌కో ద్వారా ఐకెపి అధికారుల సహకారంతో సోలార్ పవర్ సిస్టంలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీపై రుణాలు అందజేస్తున్నారు. వీటిని ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తి చేసుకొని.. మానం వాడుకోగా.. మిగిలిన విద్యుత్ విక్రయించే అవకాశం కల్పిస్తున్నారు. దీనిపై రెడ్ కో అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో టీఎస్ రెడ్‌కో ద్వారా ఇప్పటి వరకు 253 సోలార్ సిస్టంను ఏర్పాటు చేశారు. నస్రుల్లాబాద్ మండలం అంకోల్ క్యాంప్, తిమ్మాపూర్ గ్రామాలలో అత్యధికంగా సోలార్ సిస్టంలను ఏర్పాటు చేసుకున్నారు. లింగంపేట్ మండలం మోతే గ్రామంలో సోలార్ సిస్టంపై అవగాహన కల్పించడం ద్వారా గ్రామంలో కూడా గ్రామస్తులు ఎక్కువ సంఖ్యలో ముందుకు వచ్చి ఏర్పాటు చేసుకున్నారు. అంకోల్ క్యాంప్, తిమ్మాపూర్ గ్రామాలను రొల్ మాడల్‌గా తీసుకొని ఈ మధ్యకాలంలో గ్రామాలలో సైతం సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సమావేశాలు నిర్వహిస్తున్నారు.

పెట్టుబడి.. సబ్సిడీ.. తిరిగి చెల్లింపు

1 కెవి, 2 కేవీ, 3 కెవి కెపాసిటీ గల సోలార్ సిస్టంలు ఉన్నాయి. ఉదాహరణకు 2 కె.వి సోలార్ సిస్టంను ఇంట్లో ఏర్పాటు చేసుకోవడానికి రూ.1,42,200 రూపాయల ఖర్చు అవుతుంది. బ్యాంకు రుణం రూ.1,00,000, సబ్సిడీ 39,200 రూపాయలు ఉంటుంది. సభ్యురాలు రూ.3000 చెల్లించాలి. ప్రతి నెల ఈఎంఐ 2,243 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

విద్యుత్ శాఖ నుండి వచ్చే ఆదాయం ఎంత..?

సోలార్ పవర్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం ద్వారా 2 కెవి సోలార్ పవర్ సిస్టం ఒక రోజుకు 8 నుంచి 10 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. నెలకు కనీసంగా 300 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. ఒక గృహానికి సుమారుగా 150 యూనిట్లను వినియోగించుకున్నా మిగిలిన 150 యూనిట్ల విద్యుత్‌కు విద్యుత్‌ను టీఎస్ఎన్‌పీడీసీఎల్ గ్రిడ్‌కు అనుసంధానం చేసి సరఫరా చేస్తే ఒక యూనిట్‌కు రూ.4.50 అంటే 150 యూనిట్లకు 675 రూపాయల ఆదాయాన్ని విద్యుత్ శాఖ అందిస్తుంది.

సోలార్ సిస్టంను బిగించుకునే విధానం..

సోలార్ పవర్ సిస్టంను బిగించుకునేవారు టీఎస్ రెడ్కో, ఐకెపి కార్యాలయంలో అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ. 3,450 చెల్లించాలి. టీఎస్ రెడీకో సంస్థ నుండి టెక్నీషియన్లు వచ్చి సోలార్ పవర్ సిస్టం ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని పరిశీలించి టెక్నీషియన్ లే ఇంటి వద్ద పూర్తిగా సోలార్ పవర్ సిస్టం ఏర్పాటుచేసి బిగించి వెళ్తారు.



సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు... సమస్యలు

సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రజలకు ఉపయోగమున్న, సమస్యలు కూడా ఉన్నాయి. సోలార్ పవర్ సిస్టం ద్వారా ఇంటిలో విద్యుత్ శాఖ నుండి విద్యుత్ ఉంటేనే పనిచేస్తుంది లేదంటే విద్యుత్ ఉండదు. మిగులు విద్యుత్‌కు రావాల్సిన ఆదాయాన్ని విద్యుత్ శాఖ వారు ప్రతి నెల ఇవ్వకుండా 6 నెలలకు, సంవత్సరానికి ఒకసారి చెల్లిస్తారు. కొన్నిచోట్ల విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకుంటే తప్ప మిగులు విద్యుత్ కు ఆదాయాన్ని ఇవ్వడం లేదు.

సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు చేసుకోవడానికి కొన్నిచోట్ల ఆసక్తి చూపుతున్నా.. మరికొన్ని చోట్ల స్థలం లేని కారణంగా సోలార్ పలకలు పగిలిపోతే ఇబ్బందులు ఏర్పడతాయని, కోతుల కారణంగా సోలార్ ప్లేట్లు పగిలిపోతాయని వెనకడుగు వేస్తున్నారు. ఎవరైనా సోలార్ ప్లేట్లపై రాళ్లు విసిరిన పగిలిపోతాయనే భయంతో ఆసక్తి చూపడం లేదు. చిన్న చిన్న సమస్యలు ఉంటే సోలార్ పవర్ సిస్టం ను టెక్నీషియన్లు రిపేరు చేస్తారు. సోలార్ పలకలు పగిలిపోతే తిరిగి వినియోగదారుడే కొనుక్కోవాల్సి వస్తుందనే భయంతో వెనకడుగు వేస్తున్నారు.



రీడింగ్ చెక్ చేస్తున్న సిబ్బంది

సోలార్ పవర్ సిస్టంను ఇప్పటివరకు ఏర్పాటు చేసుకున్న వినియోగదారుల ఉపయోగాలు, సమస్యలు " నవతెల ంగాణ" పరిశీలించగా సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు చేసు కున్న ప్రతినెల విద్యుత్ శాఖ అధికారులకు మినిం బిల్లు 100 లేదా 150 రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. లింగంపేట్ మండలం మోతే గ్రామంలో 3 కెవి కెపాసిటి సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు చేసుకున్న ఒక వినియోగదారుడికి విద్యుత్ శాఖ నుండి 1200 రూపాయల బిల్లు వచ్చిందని తెలిపారు. సోలార్ పవర్ సిస్టం ద్వారా ఎంతో కొంత ఆదాయం వస్తుందని ఆశతో ఏర్పాటు చేసుకుంటున్న వినియోగదారులకు ఆదాయం సరైన సమయానికి రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ప్రతినెల మినిమం బిల్లు, కష్టం చార్జీలు అని విద్యుత్ శాఖ వారు మళ్ళీ బిల్లులు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించేందుకు.. ఎల్లప్పుడూ అందుబాటులో

టీఎస్ రెడ్ కో అధికారి గంగాధర్

సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు చేసుకున్న వారికి కచ్చితంగా ఆదాయం వస్తుందని, వినియోగదారుడు ఏర్పాటు చేసుకున్న తర్వాత 6 నెలలకు ఒకసారి వాడుకున్న విద్యుత్ యూనిట్ల మిగులు విద్యుత్‌ను లెక్కించి చెక్కు రూపంలో గానీ, నేరుగా బ్యాంక్ అకౌంట్‌లో కానీ డబ్బులు జమ అవుతాయి. ప్రస్తుతం ఈ మధ్య కాలంలోనే సోలార్ పవర్ సిస్టం ను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నాము. సోలార్ పవర్ సిస్టం లో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి వినియోగదా రులకు అందుబాటులో ఉంటామని తెలిపారు.



పసుపు కుప్పపై దిగాలుగా చూస్తున్న రైతు

పసుపు రైతు విచారం

నవతెలంగాణ-ఏర్గట్ల

ఈసారి అధిక వర్షాలతో పసుపు పంట దిగుబడి తగ్గిందని దిగులు చెందుతున్న రైతులు.. మార్కెట్‌లో పలుకుతున్న ధరతో ఆవేదనకు గురవుతున్నారు. ఎన్నో ఆశలతో పంటను నిజామాబాద్ మార్కెట్‌కు తరలిస్తే ధర పతనంతో పెట్టుబడులు సైతం తిరిగిరావడం లేదని వాపోతున్నారు. శుక్రవారం నిజామాబాద్ మార్కెట్ యార్డులో ఓ రైతు విచారం వ్యక్తం చేస్తూ దిగాలుగా పసుపు కుప్పపై పడుకోగా.. నవతెలంగాణ ఆరా తీసింది. ఏర్గట్ల మండలం దోంచంద గ్రామానికి చెందిన ఆశిరెడ్డి శ్రీనివాస్ తనకున్న మూడు ఎకరాల్లో పసుపు పంట సాగు చేశాడు. భారీ వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి తగ్గింది. ఎకరాకు సుమారు 25 క్వింటాళ్ల రావాల్సి ఉండగా.. 15-16 క్వింటాళ్ల వరకే వచ్చినట్టు తెలిపాడు. ఒక్కో ఎకరాకు సుమారు లక్ష వరకు ఖర్చుపెట్టినట్టు తెలిపారు.

పంటను అమ్ముదామని మార్కెట్‌కు తీసుకొస్తే క్వింటాకు రూ. 4056 ధర పలికింది. ఈ ధరతో మేము పెట్టుబడులు పెట్టిన డబ్బుల్లో సగం సైతం తిరిగిరావడం లేదని వాపోయాడు. పసుపు ధర పతనంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

డ్రయినేజీ పనులు అడ్డగింత

- ప్రజాప్రతినిధులు-బాధితుల మధ్య వాగ్వాదం

నవతెలంగాణ-భిక్కనూర్



రాస్తారోకో చేస్తున్న మహిళలు

భిక్కనూర్ పట్టణంలో 55 ఫీట్ల లోపు మురికి కాల్వల నిర్మాణ పనులను ప్రారంభించిన విషయం తెలిసిందే. గురువారం మురికి కాలువల నిర్మాణ పనులను కొంత వరకు చేపట్టారు. శుక్రవారం ఉదయం రెండవ రోజు మురికి కాలువల నిర్మాణ పనులు చేపడుతున్న సమయంలో 55 ఫీట్ల లోపల ఇంటిని నిర్మించుకున్న బాధితులు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులపై తిరగబడి నిర్మాణ పనులను ఆపివేశారు. బాధితులకు, గ్రామపంచాయతీ పాలకవర్గానికి మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. అనంతరం మహిళలు రోడ్డుపై కూర్చుని ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసుల రంగ ప్రవేశం చేసి గొడవను శాంతింపజేసిన బాధితులు అక్కడి నుంచి వెళ్లకపోవడంతో సీఐ తిరుపయ్య ఘటన స్థలానికి చేరుకొని అభివృద్ధి పనులను అడ్డుకుంటే చర్యలు తప్పవని పనులకు సహకరించాలని సూచించడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఏసీపీగా బాధ్యతలు స్వీకరిస్తున్న కిరణ్‌కుమార్

నిజామా బాద్ ఏసీపీగా కిరణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ ఏసీపీగా పని చేసిన ఆర్. వెంకటేశ్వర్‌ను డీజీపీ కార్యాలయా నికి అటాచ్ చేసిన విషయం విధితమే. ఆ స్థానంలో కిరణ్ కుమార్ ఏసీపీగా భాధ్యతలు చేపట్టారు. వరంగల్ జిల్లాకు చెందిన కిరణ్ కుమార్ ఇటీవల వరకు నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఏసీపీగా పనిచేశారు. నిజామాబాద్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రాధన్యత ఇస్తానని, ఫ్రెండ్లీ పోలీస్ అమలు చేస్తామన్నారు. కొత్తగా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్ ను నిజామాబాద్ సబ్ డివిజన్ సీఐలు, ఎస్‌హెచ్ ఓలు, ఎస్సైలు మర్యదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. కాగా ఏసీపీ.. మర్యాదపూ ర్వకంగా సీపీ నాగరాజును కలిశారు.

తల్లిదండ్రులే నిజమైన హీరోలు

- జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం



మాట్లాడుతున్న నోడల్ అధికారి సలాం

నవతెలంగాణ-రామారెడ్డి

సినిమా హీరోల కంటే, తల్లిదండ్రులే నిజమైన హీరోలని, వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల వీడ్కోలు సమావేశం, కళాశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ సలాం మాట్లాడుతూ.... అబ్దుల్ కలాం, స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని భావితరాల భారత్ భవిష్యత్తుకు పునాదులు వేయాలని అన్నారు. ప్రాక్టీస్ పరీక్షలకు, అన్యువల్ పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని, మంచి మార్కులతో పాసై ఉన్నత చదువులకు వెళ్లాలని అన్నారు. ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మధు శ్రీవాత్సవ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప వ్యక్తిత్వం కలవారు

- వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ అంత్యక్రియల్లో స్పీకర్ పోచారం
- బాల్య స్నేహితుడి మృతితో కంటతడి

నవతెలంగాణ-బాన్సువాడ/వర్ని

బాల్య స్నేహితుడు, నిజామాబాద్ జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్, బాన్సువాడ గ్రామీణ మండలం రాంపూర్ గ్రామ నివాసి సాలంబిన్ అలీ పార్థీవ దేహానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నప్పటికి, చిన్నానాటి స్నేహితుడు మరణించడంతో చివరి చూపు కోసం శుక్రవారం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి బాన్సువాడకు చేరుకున్నారు. రాంపూర్ గ్రామంలోని మజీద్ వద్ద ఉంచిన చిన్ననాటి స్నేహితుడి భౌతిక కాయాన్ని చూసి స్పీకర్ పోచారం కంటతడి పెట్టుకున్నారు. సాలంబిన్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. మజీద్ వద్ద సాలంబిన్ పాడే (జనాజా) ను మోసిన స్పీకర్ పోచారం.. అనంతరం రాంపూర్ నుండి బాన్సువాడ ఈద్గా వద్దకు ర్యాలీగా తరలివచ్చారు. ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం బాన్సువాడ నేక్ బీబీ సాహెబ్ స్మశానవాటికలో ముస్లిం సంప్రదాయాల ప్రకారం జరిగిన ఖననం (తద్ ఫిన్) కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్పీకర్ మాట్లాడారు. 'చిన్ననాటి మిత్రుడు సాలంబిన్ అలీ మరణం బాధాకరం. సాలంబిన్ మరణవార్త వినగానే దిగ్భ్రాంతికి లోనై దుఃఖానికి గురయ్యాను. చాలా మంచి వ్యక్తిత్వం కలిగిన వారు. నాతో ఎంతో ఆప్యాయంగా, గౌరవంగా మాట్లాడేవారు. సాలంబిన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నా' అని అన్నారు. స్పీకర్ వెంట డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ దఫెదార్ రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.



వక్ఫ్‌బోర్డ్ మాజీ చైర్మన్ సాలంబిన్ పాడె(జనాజా) మోస్తున్న స్పీకర్ పోచారం, డీసీసీడీ చైర్మన్



గంగాధర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

పరామర్శ : కోటగిరి మండల విలేకరి, కోటగిరి మాజీ సర్పంచ్ స్వరూప భర్త హంగర్గ గంగాధర్ గుండెపోటుతో మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పోచారం శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. గంగాధర్ ఆకస్మిక మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన స్పీకర్.. స్వరూపను వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

జన్మదిన వేడులకు దూరంగా స్పీకర్

నవతెలంగాణ-వర్ని

స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన 74వ జన్మదిన వేడుకలకు దూరంగా ఉన్నారు. ప్రతేడులాగానే ఈసారి అన్నదానం, ఉచిత రక్తదాన శిబిరాలు, వేడుకలు, నిర్వహించేందుకు ఉమ్మడి వర్ని మండలం వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు సిద్ధమవ్వగా స్పీకర్ సూచన మేరకు నిలిపివేశారు. పార్టీ కార్యకర్తలు ఇద్దరు మృతిచెందగా, వారి కుటుంబీకులు బాధలో ఉండగా.. తాను పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోకూడదని, కార్యకర్తల సంతోషంగా ఉన్నప్పుడు చేసుకుంటానని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చెప్పినట్టు నాయకులు తెలిపారు. దీంతో ఎక్కడా కూడా సంబురాలు చేపట్టలేదని తెలిపారు.

నిర్మాణ రంగ కార్మికులకు పనిభద్రత కల్పించాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఎం. సుధాకర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను పెంచాలని, పని భద్రత కల్పించాలని ఇతర సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్టియు) పోరాడుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని నిర్మాణ రంగ కార్మికులు, పెయింటర్స్ తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘంలో చేరారు. ఇతర నిర్మాణ కార్మికులకు మెరుగైన సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. ముఖ్యంగా పని భద్రత కల్పించాలని, కార్మికశాఖ లేబర్ కార్డులు ఇవ్వాలని, పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించాలన్నారు. పెళ్లికానుక, డెలివరీ పథకాన్ని 30 వేల నుంచి లక్షకు పెంచాలన్నారు. సహజ మరణానికి లక్ష నుంచి 5 లక్షల వరకు, ప్రమాదవశాత్తు మరణిస్తే 6 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచి ఇవ్వాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికులకు అందరికి మోటారు బైక్ లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం నిర్మాణ రంగ కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలలో కలిసి రావలన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్ఎయు జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్, నాయకులు మురళి, రాంచందర్, అజీమ్, అలీం, అజార్, మహమూద్ ప్రభాకర్, నరేష్, సుమన్, బలరాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుధాకర్

వైభవంగా స్పటిక లింగ పున:ప్రతిష్టాపన

నవతెలంగాణ-నవీపేట్



ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

మండలంలోని యంచ శ్రీ కేదారేశ్వర ఆలయంలో మూడు రోజులుగా అంగరంగ వైభవంగా స్పటిక లింగ పున : ప్రతిష్టాపన కార్యక్రమాలు కొనసాగాయి. అచ్యుత్ బాబా వారి ఆధ్వర్యంలో శ్రౌతి మురళీధర్ శర్మ భక్త బృందం ఆధ్వర్యంలో యజ్ఞయాగాలు నిర్వహించి స్పటిక లింగ పున: ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఏటీఎస్ శ్రీనివాస్ శుక్రవారం హాజరయ్యారు. స్పటిక లింగ విగ్రహాన్ని కనపర్తి మునీంద్ర స్వామి, ధ్వజ స్తంభాన్ని గరికపాటి రామకృష్ణ దాతలుగా నిలిచారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి సవిత బుచ్చన్న, సర్పంచ్ లహరి ప్రవీణ్ కుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు భక్తులు పాల్గొన్నారు.

దూడలకు వ్యాక్సినేషన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలకేంద్రంలో 4 నుండి 8 నెలల వయస్సు గల (21) గోజాతి దూడలు, 38 గేద జాతి దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు పశువైద్యాధికారి కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, ఎంపీటీసీలు గంగారెడ్డి, మరియా సతీష్, కో-ఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ

నిజామాబాద్

2

శనివారం 11 ఫిబ్రవరి 2023

మామిడిపల్లిలో చైన్ స్నాచింగ్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి వెంకటేశ్వర కాలనీకి చెందిన బుకసాదుల మాధవి మహిళ మెడ నుండి బైకుపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి రెండున్నర తులాల గోల్డ్ చైన్ లాక్కొని వెళ్లినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు శుక్రవారం తెలిపారు. బట్టల వ్యాపారం చేసుకుని జీవించే ఈమె తన స్కూటీపై వెంకటేశ్వర కాలనీలోని రేషన్ షాప్ కి వెళ్లి రేషన్ బియ్యం తీసుకొని తన ఇంటికి వెళ్తోంది. ఆమె వెనుకాలే బైకుపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలోని సుమారు రెండున్నర తులాల పుస్తెలతాడును దొంగిలించుకుని పోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న జిల్లా వైద్యాధికారి సుదర్శనం

కేసీఆర్ కిట్, ఎంసిహెచ్ కిట్ల ఆన్‌లైన్ ప్రక్రియపై అవగాహన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జిల్లా పరిధిలోని పీహెచ్‌సీ, యుపీహెచ్‌సీ ఆరోగ్య కార్యకర్తలు, పర్యవేక్షణ అధికారులకు ఎంసీహెచ్, కేసీఆర్ కిట్ ఆన్‌లైన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. శుక్రవారం డిచ్‌పల్లి సిహెచ్‌సీలో నిర్వహించిన సమావేశంలో జిల్లా వైద్యాధికారి సుదర్శనం పాల్గొని పలు సూచనలు చేశారు. ఆరోగ్య కార్యకర్తలందరూ పెండింగ్ ఉంచకుండా డేటా నమోదు చేయాలన్నారు. పర్యవేక్షణ అధికారులు నిరంతరం డేటాను పర్యవేక్షించి తమ పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో డేటా పెండింగ్ ఉంచకుండా చూడాలన్నారు. ప్రసవాలు పెంచాలని, ప్రసవం జరిగిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. పూర్ పర్ఫార్మెన్స్ ఉన్న వారిని మందలించారు. ప్రతిరోజు చేసే సేవలు వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్, ఎంసీహెచ్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం కోసం

16న చలో హైదరాబాద్

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్
- సీఎం హామీలు అమలుచేయాలి
- ఆంధ్రప్రదేశ్‌లోలా రూ.10వేల వేతనం నిర్ణయిచాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనంకోసం ఈనెల 16న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్టు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. ఆశావర్కర్ల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 26వేల మంది ఆశ వర్కర్లు పేదలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని తెలిపారు. పారితోషికాలు లేని అనేక అదనపు పనులు ఆశాలు చేస్తున్నారన్నారు. కంటి వెలుగు, లెప్రసీ తదితర ప్రభుత్వం నిర్ణయించిన అన్ని పనులు చేస్తున్నారని తెలిపారు. ఫిక్సిడ్ వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత లేదని అన్నారు. కనీసం ప్రసూతి సెలవులు కూడా ప్రభుత్వం నిర్ణయం చేయలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని 108 రోజులు దేశాలు సమ్మె చేశారని అన్నారు. దీంతో ముఖ్యమంత్రి ప్రగతి భవన్లో ఆశాలతో సమావేశం ఏర్పాటు చేసి ఆరు వేల రూపాయలు ఫిక్సిడ్ చేతనం ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్లు ఆశాలకు రూ.10వేల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలన్నారు. సమస్యలను పరిష్కారం చేయకుంటే రాబోయే కాలంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి విజయ, జిల్లా కోశాధికారి రేణుక ఉపాధ్యక్షులు సుకన్య, బాలమణి, విజయ, దివ్య, సహాయ కార్యదర్శులు, లలిత, లత వనిత స్వప్న తదితరులు పాల్గొన్నారు.



ఆశాల సమావేశంలో మాట్లాడుతున్న నూర్జహాన్

న్యాక్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-భీంగల్

.న్యాక్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ విభాగాలలో ఉచిత శిక్షణను అందజేయనున్నట్లు ఇంచార్జీ దిలీప్‌గౌడ్ తెలిపారు. భీంగల్ మున్సిపల్ పట్టణకేంద్రానికి చెందిన నిరుద్యోగులు పదవతరగతి పాసై 35 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తివివరాలకు క్రింది 9704587655 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

ఎన్జీవోఎస్ నిధులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గిరిజన ప్రజలకు స్వచ్ఛందంగా సేవలందించుచున్న ఎన్జీవో ఎస్, వివోఎస్ మొదలగు నిజామాబాద్ జిల్లాకు చెందిన వారినుండి భారత కేంద్ర ప్రభుత్వ గిరిజన శాఖ ద్వారా Grant-in-Aid నిధులు పొందుటకు గాను వెబ్‌సైట్ (www.ngograntsmota.gov.in/bo-login) ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేది: 12-03-2023 గా నిర్ణయించారన్నారు. దరఖాస్తు ప్రతులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, నిజామాబాద్ నందు సమర్పించాలన్నారు.

సర్వశిక్షా అభియాన్ జేఏసీ జిల్లా కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన జిల్లా కార్యవర్గం

నవతెలంగాణ-భీంగల్

జిల్లా సమగ్ర సర్వశిక్షా అభియాన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రవికిరణ్, గౌరవ అధ్యక్షులుగా అశ్రాఫ్ అలీ, జనరల్ సెక్రటరీగా డప్పు దిలీప్, జాయింట్ సెక్రటరీగా సాగర్, భూపేందర్, నాగేష్‌గౌడ్, రాజు, అంజయ్య, రమష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వం కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు త డిమాండ్ చేశారు.

ఆర్ఎంపి డాక్టర్‌కు పరామర్శ

నవతెలంగాణ-భీంగల్

పట్టణకేంద్రానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ నవీన్‌ను బిజెపి జిల్లా నాయకుడు మల్లిఖార్జున్ రెడ్డి పరామర్శించారు. నవీన్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈయన వెంట మండల బిజెపి నాయకులు ఉన్నారు.

హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రముఖ ఆంగ్ల పత్రిక నిర్వహించనున్న సదస్సులో పాల్గొనడానికి చెన్నైలో పర్యటిస్తున్న టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రముఖ నటుడు సినీ హీరో అర్జున్ సర్జ నిర్మించిన హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అర్జున్ దంపతులు కల్వకుంట్ల కవితకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ... చెన్నైలో పర్యటించడం తనకు ఎప్పుడూ ఆనందంగా ఉంటుందని తెలిపారు. తమిళనాడు అస్తిత్వం చాలా గొప్పదని, అక్కడి ప్రజలు స్ఫూర్తిదాయకంగా ఉంటారని అన్నారు. తమిళనాడు ప్రజలు తమ సంస్కృతి భాష చరిత్ర వారసత్వం పట్ల గర్వంగా ఉంటారని, ప్రతి ఒక్కరికి ఆ గౌరవభావం ఉండాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆలోచన తత్వం భారతీయులను ఐక్యంగా ఉంచుతుండడం గర్వంగా ఉందని తెలిపారు. దేశంలోని అతిపెద్ద హనుమాన్ దేవాలయాన్ని నిర్మించినందుకు అర్జున్‌కు కవిత అభినందనలు తెలిపారు.



ఎమ్మెల్సీ కవితతో నటుడు అర్జున్

14న ఉద్యోగ మేళా

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల14 న ఉద్యోగ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి అధికారి శ్రీ సిరిమల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగమేళాకు ముతూట్ ఫైనాన్స్ నిజామాబాద్ జిల్లా పరిధిలోనే జూనియర్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ (జూనియర్ రిలేషన్షిప్, ప్రొవిజినరీ ఆఫీసర్స్, ఇంటర్సిటీ ట్రైని, ఉద్యోగాలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్హత ఏదైనా డిగ్రీ, ఎంబీఏ, ఎం కామ్, ఆ పైన వయోపరిమితి లోపు ఉండాలని తెలిపారు. (జీతం 17000) ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఉదయం 10-00 గంటలకు ఉపాధి కార్యాలయం శివాజీ నగర్ నిజామాబాద్‌లో హాజరు కావాలని పేర్కొన్నారు. వివరాలకు 9581768413, 9959456793 వివరాలు బయో డేటా, ఆధార్ కార్డు, పాసుపోర్టు సైజు ఫోటో, సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కంఠేశ్వర్

జేఈఈ మెయిన్ నిజామాబాద్ (గూపన్ పల్లి) బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. 2020-21 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు సాయి కృతిక్ 99.62, గణ 99.12, సాయి నమన్ 97.56 పర్సంటేజీ సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రవీణ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీజీఎం లక్ష్మణరావు, కోఆర్డినేటర్ నరేందర్, ప్రిన్సిపాల్ ప్రవీణ, ఐపీఎల్ ఇన్చార్జి శివకుమార్, సిబ్యాచ్ ఇంచార్జి రాజు, డీన్ వెంకటేష్ విద్యార్థులను అభినందించారు.







ఇష్టానుసారంగా కరెంటు సరఫరా సరికాదు

- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ముప్కాల్

రైతులకు అందించే త్రీపేజ్ కరెంటు ఇష్టానుసారంగా సరఫరా చేయడం సరైంది కాదని మండల ప్రజల ప్రతినిధులు అన్నారు. ఈ అంశాన్ని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 24 గంటలపాటు సాగునీటిని అందించేలా చొరవ చూపాలని మండల ప్రజాప్రతినిధులు విద్యుత్ అధికారులను కోరారు. ముప్కాల్ ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ సామ పద్మ అధ్యక్షతన చేపట్టిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యుత్ సమస్య గురించి మాట్లాడారు. విద్యుత్ సమస్య లేకుండా రైతులకు మేలు చేకూర్చేలా చూడాలన్నారు. గ్రామాల్లో కోతులు, కుక్కల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, తహసీల్దార్ విక్రమ్, ఎంపీవో భరత్ చంద్ర, సర్పంచులు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

నీటి శుద్ధి యంత్రం అందజేత



పాఠశాలకు అందజేసిన నీటిశుద్ధియంత్రం

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలకు గ్రామ వాస్తవ్యులైన తిప్పర్తి ప్రవీణ్ కుమార్ రూ.45వేల విలువ గల నీటి శుద్ధి యంత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో పాఠశాలకు, గ్రామానికి మరిన్ని సేవలను అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్క మల్లుబాయి, ఉప సర్పంచ్ జక్క గంగాధర్, మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, ముప్కాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుండోజి నరేందర్, గ్రామ కార్యదర్శి రాజ్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు సాంబారు లక్ష్మీ నారాయణ, ఎస్ఎంసీ ఛైర్మన్ పిప్పర గణేష్, మాజీ ఉప సర్పంచ్ ఎట్టం మహేష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోనాసముందర్ పాఠశాలలో స్వయం పాలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఎనిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై అన్ని తరగతుల విద్యార్థులకు బోధన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుమన సుచిత్ర వాణి మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉపాధ్యాయులు గా విధి నిర్వహణ చేయడంవల్ల క్రమశిక్షణ అలవడుతుందన్నారు. దీని ద్వారా ఉపాధ్యాయుల అనుభవాలను విద్యార్థులు తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం స్వయం పరిపాలనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలన



మాట్లాడుతున్న డీఆర్‌డీవో చందర్

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ మండలంలోని తానాకుర్దులో అవెన్యూ ప్లాంటేషన్, మోపాల్ గ్రామంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని డీఆర్‌డీఓ చందర్ శుక్రవారం సందర్శించారు. ఉపాధి హామీపై పలు సూచనలు ఇచ్చారు. వేసవికాలం సమీపిస్తు న్నందున రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు జాగ్రత్తగా కాపాడాలని, ఒక మొక్క కూడా ఎండిపోకూడదని ఆయన సూచించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ట్యాంకర్‌తో నర్సరీ మొక్కలకు నీళ్లు పోయించాలని సూచించారు. అన్ని క్రీడా ప్రాంగణాలు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లింగం నాయక్, సర్పంచ్ లతా భూషణ్, పంచాయతీ సెక్రటరీ ధీరజ్, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

నేడు తెలంగాణ దారి దీపాలు సంపుటి పరిచయ సభ

నవతెలంగాణ-మోపాల్

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షులు డాక్టర్ గంటా జలంధర్ రెడ్డి సంపాదకత్వంలో వెలువడిన తెలంగాణ దారి దీపాలు మొదటి సంపుటి పరిచయ సభ ఈనెల 11న ఉదయం 10 గంటలకు నర్సింగ్‌పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతుందని తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్ప ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 336 మంది తెలంగాణ ప్రముఖుల వివరాలు ప్రచురించిన ఈ పుస్తకంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన పదిమంది ప్రముఖుల వివరాలు పొందుపరచామని, ఈ పుస్తకం భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. తెరసం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి వి. నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, ఒలంపిక్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విశిష్ట అతిథిగా, తెరసం ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ గౌరవ అతిథిగా పాల్గొంటారని ఈ కార్యక్రమంలో సాహిత్య అభిమానులు, కవులు రచయితలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

దుబాయ్‌లో మరణశిక్ష నుంచి బయటపడ్డా

- 17ఏండ్లకు ఇంటికి చేరిన బాధితుడు మకూరి శంకర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

అందరి సహాయ సహకారాలతో మరణ శిక్ష నుంచి బయటపడ్డానని దుబాయ్ నుంచి వచ్చిన మకూరి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 17 ఏండ్లక్రితం దుబాయిలో పుజిర స్టేట్లో ఒక చిన్న కంపెనీలో ఫోర్ మెన్ గా పని కోసం వెళ్ళానని తెలిపారు. ఆ సమయంలో తన భార్య గర్భిణిగా ఉందని, ఆ తర్వాత కొడుకు పుట్టాడని అన్నారు. మూడు సంవత్సరాల తర్వాత సెలవులలో రావాల్సి ఉండగా అదే కంపెనీలో పని చేస్తున్న రాజస్థాన్ కు చెందిన రామవతార్ కుమవత్ అనే వ్యక్తి ఆరంతస్తుల పైనుండి పడి మరణించారని తెలిపారు. ఆ పని చేస్తున్న సైట్‌కి ఫోర్ మన్ గా పనిచేస్తున్నానని, ఆ కంపెనీ ఓనర్ ఎక్కడ తన మీద పడుతుందోనని ఆ నేరం తనపై వేశారని అన్నారు. చేయని నేరానికి శిక్ష ఎందుకు వేస్తున్నారని పలుమార్లు కోర్టుకు విన్నవించిన దానికి సరైన ఆధారాలు కావాలంటూ పట్టించుకోలేదని, దీనికి తోడు పోలీసులు బలవంతంగా ఈ నేరం చేసినట్టు కఠిన ఆంక్షలు పెట్టి ఒప్పించారని అన్నారు. దీంతో కోర్టు 2013 లో మరణశిక్ష విధించిందని తెలిపారు. చనిపోయిన వారి కుటుంబం నుంచి క్షమాభిక్ష లెటర్ ఇస్తే మరణ శిక్ష నుంచి బయటపడవచ్చని కోర్టు నిర్దేశిస్తే తన భార్య భూదేవి గతంలో ఇలాంటి సమస్యలను పరిష్కరించిన దేగమ్ యాదగౌడ్‌ని కలిసి ఎలాగైనా తన భర్తను కాపాడాలని వేడుకుందని తెలిపారు. యాదా గౌడ్ తనకున్న సంబంధాలతో దుబాయిలో ఉన్న లాయర్ అనురాధతో సంప్రదించి, రాజస్థాన్ లోని రామవతార్ కుమవత్ కుటుంబానికి వెతికి పట్టుకొని దాదాపుగా నాలుగు సార్లు ఆర్మూర్ నుండి రాజస్థాన్‌కి పోయి వారిని ఒప్పించి వారి కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం ఇస్తానని ఒప్పందం కుదురుచుకున్నారన్నారు. ఐదు లక్షలు చందాల రూపంలో సేకరించి బాధిత కుటుంబానికి సెప్టెంబర్ నెలలో డిడి రూపంలో ఇచ్చి క్షమాభిక్ష లెటర్ తీసుకున్నారని అన్నారు. పుజిరా జైలుకి, లాయర్ అనురాధకి పంపించి కోర్టులో సబ్మిట్ చేస్తే శిక్ష నుంచి తప్పించారన్నారు. వారం రోజుల క్రితం టికెట్ ఇచ్చి ఇండియాకు పంపించారని తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ చేరుకున్నానని అన్నారు. కేసునుంచి బయటపడేందుకు సహాయ సహకారాలు అందించిన రాజస్థాన్ వాసి గోయాంకకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాళ్లతో మాట్లాడి ఇక్కడికి రప్పించి డిడి అందజేసి క్షమాబిక్షకు ఒప్పించిన యెండల లక్ష్మీనారాయణ, గ్రామ ప్రజలు యాదగౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



యాదాగౌడ్‌తో కలిసి మాట్లాడుతున్న మకూరి శంకర్

పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా సుభద్ర

నవతెలంగాణ-సిరికొండ

ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర 3వ మహసభలు ఈనెల 7,8తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ మహసభల్లో నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం తాళ్లరామడుగు గ్రామానికి చెందిన బి. సుభద్ర ను రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నారని శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. 20సంవత్సరాలుగా మహిళా సంఘం ఆధ్వర్యంలో స్త్రీల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు. భవిష్యత్ లో మహిళల సమస్యలపై రాజీ లేని పోరాటం నిర్వహిస్తానని పేర్కొన్నారు. సుభద్ర తో పాటు రాష్ట్ర కమిటీలోకి బోధన్ ప్రాంతానికి చెందిన పి.లక్ష్మి, మాక్లూర్ మండలం ఒడ్యాట్ పల్లి గ్రామానికి చెందిన డి. సవితను కార్యవర్గ సభ్యులుగా తీసుకున్నారని తెలిపారు.



రైతుబంధు సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ శారదా, జడ్పీటీసీ తిర్మల్ గౌడ్ ఆధ్వర్యంలో రైతుబంధు సమితి క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శారదా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు మండల సమితి అధ్యక్షుడు నర్సారెడ్డి, సర్పంచ్ నల్లపు అంజలి జడ్పీటీసీ తీగల తిరుమలగౌడ్, ఎంపీపీ కనుగంటి శారద, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచయ్య, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు కూర చంద్రం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంచాల శేఖర్, రైతులు మన్నె సాయిరెడ్డి, నేతుల మల్లేశం, చిట్యాల రాజిరెడ్డి, కదిరే దుర్గారెడ్డి, అబ్రబోయిన రాజు పాల్గొన్నారు.

ఆదివారం అనుబంధాలు
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
శనివారం 11 ఫిబ్రవరి 2023

ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి

నవతెలంగాణ-రాజంపేట్

ఉపాధి హామీ పనిలో కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీవో బాలకిషన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ.. ఉపాధిహామీ లేబర్ తక్కువగా వస్తున్నందున లేబర్ పెంచుటకు కృషి చేయాలని సూచించారు. అలాగే నర్సరీ పెంపకంలో సీడ్ వేసి సక్రమంగా నీరు పట్టాలని ఆదేశించారు. అలాగే వందశాతం పన్నుల వసూళ్లు చేయాలని సూచించారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి రఘురాం, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవో భాస్కర్, టీఏలు సిబ్బంది పాల్గొన్నారు.

నందివాడలో వాటర్ డే

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని నందివాడ గ్రామంలో వాటర్ డే కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి రాజ్‌వీర్ శుక్రవారం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీలో వాటర్ డే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. మొక్కలను సంరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి వినోద్‌గౌడ్, ఎంపీఓ హిప్షిత రాణి, గ్రామ కార్యదర్శి గణేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

- ఖండేభల్లూర్ సర్పంచ్ మహానంద

నవతెలంగాణ-జుక్కల్



చేతిపంపులను ప్రారంభిస్తున్న సర్పంచ్

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతు న్నామని ఖండేభల్లూర్ సర్పంచ్ మహానంద శివరాజ్ దేశాయి అన్నారు. శుక్రవారం రెండు వీధుల్లో 14వ జీపీ ఆర్థిక సంఘం నిధుల వ్యయం 30వేలతో నూతనంగా చేతి పంపులను ఉప సర్పంచ్ వీరేషంతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, జేపీఎస్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని ఎర్రపహాడ్ రైతు వేదికలో రైతుబంధు సమితి క్యాలెండర్‌ను ప్రజాప్రతినిధులు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల రైతుబంధు కోఆర్డినేటర్ రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కపిల్‌రెడ్డి, సీడీసీ చైర్మెన్ మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సింలు, సర్పంచ్ సంజీవులు, ఎంపీటీసీ జలందర్‌రెడ్డి, రైతుబంధు గ్రామ అధ్యక్షులు నవీన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రాజు, రైతుబంధు సభ్యులు రవీందర్‌రెడ్డి, రాజాగౌడ్, మోహన్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, విస్తరణ అధికారులు రాకేష్, దేవేంద్ర రైతులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని మేడిపల్లి గ్రామంలో అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మేడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పిట్ల సురేశ్ స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిట్ల శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడి పనులు పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలో మన ఊరు మన మనబడి కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులతో పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో శంకర్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మండలంలోని నీలా, సాటాపూర్, వీరన్నగుట్ట, బోర్గం గ్రామాలలో మొదటి విడత నిధులు మంజూరు చేయగా అన్ని పాఠశాలలు పనులు పూర్తి అయ్యాయని వివరించారు. బోర్గాం గ్రామంలో సైతం త్వరలో పనులు పూర్తవనున్నట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ ఫిరోజ్‌ద్దీన్, సాయిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

దూడలకు వ్యాక్సిన్లు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల గ్రామంలో దూడలకు సర్పంచ్ లలిత రాఘవేందర్ వ్యాక్సిన్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ శశిరేఖ, స్థానిక నాయకులు రాఘవేందర్, ఫజల్‌ఖాన్, గోపాలమిత్ర యశ్వంత్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ప్రిన్సిపాల్ బలరాం, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ ముమ్మాయి నాగరాజ్ గురువారం పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు వారు సూచించారు. భోజన సమయంలో కార్మికులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, నాణ్యతతో కూడిన వంటలు చేయాలని వారు ఆదేశించారు.

కూనేపల్లిలో స్పెషల్ డ్రైవ్

- రూ.16 వేలు వసూళ్లు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శుల బృందం స్పెషల్ డ్రైవ్‌ను శుక్రవారం నిర్వహించారు. వారు ఇంటింటికి వెళ్లి పన్నులు వసూలు చేయగా.. రూ.16,400 వసూలు అయ్యాయని గ్రామ కార్యదర్శి కృష్ణ పేర్కొన్నారు. వారి వెంట కిసాన్ తాండ కార్యదర్శి సాయి బాబా, కళ్యాపూర్ గ్రామ కార్యదర్శి రోజా, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-ఎడపల్లి



ధ్వజస్తంభం ప్రతిష్టాపన

మండలంలోని మంగల్‌పాడ్ గ్రామంలో ఈ నెల 8, 9, 10వ తారీకు వరకు మూడు రోజులపాటు నూతనంగా నిర్మించిన శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో ఉదయం, సాయంకాలం కుంకు మార్చన, పూర్ణహారతి తదితర భక్తి కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో కన్నుల పండువగ నిర్వహించారు. శ్రీ విద్యారణ్య భారతి స్వామి చార్యులు, పలుగుట్ట స్వామి శ్రీ మంగి రాములు మహారాజ్, మల్లారం స్వామి శ్రీ పిట్ల కృష్ణ బాల మురళి మహారాజ్, చిలుకూరి శివాలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్, సాంబశివరావు జోష్ మహారాజ్ సంయుక్త ఆధ్వర్యంలో సన్నాయి భాజబజంత్రీల మధ్య కార్యక్రమాలను కొనసాగించారు. శుక్రవారం ఉదయం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్ఠాపించిన అనంతరం ఆలయం ముందర ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఎడపల్లి మాజీ వైస్ ఎంపీపీ బిళ్ళ రామ్మోహన్ దంపతులు, మంగళ్‌పాడ్, కుర్నాపల్లి, తానాకాలన్, గ్రామాల సర్పంచులు బట్టు హన్మండ్లు, దుబ్బాక సావిత్రి రవీందర్‌గౌడ్, పొల్ల భాస్కర్‌రెడ్డి దంపతులతో పాటు, ఎంపీటీసీ సభ్యురాలు వనజం నాగరాజు దంపతులు, జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ దంపతులు, ఉపసర్పంచ్ కుంట శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోండి

- పలువురు ప్రజాప్రతినిధులు
- పలుచోట్ల కంటివెలుగు ప్రారంభం

నవతెలంగాణ-విలేకరుల బృందం

బిచ్కుంద : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ అశోక్ పటేల్ ప్రారంభించారు. అనంతరం వైద్యులచే ఎంపీపీతో పాటు ప్రజాప్రతినిధులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని, దృష్టిలోపం ఉన్నవారికి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిసుందని తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎంసీ చైర్మన్ శ్రీహరిరాజు, ఉపసర్పంచ్ నాగరాజు, ఆరోగ్య బోధకులు దస్థిరాం, టీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకటరావు దేశాయ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బసవరాజ్ పటేల్, ఆరోగ్య సిబ్బంది దుర్గమని, ఫ్లొరెన్స్, బాలమణి, గంగామణి, ఆశాకార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీపీ..

సదాశివనగర్ : మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీపీ గైని అనుసూయ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కమిలి నర్సింలు, సర్పంచ్ బడాల భాస్కర్‌రెడ్డి, ఎస్‌హెచ్‌వో నాగరాజు, సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎన్ఎంలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు, బస్‌స్టాండ్ పనులను పరిశీలించిన కౌన్సిలర్లు..

ఎల్లారెడ్డి : పట్టణ కేంద్రంలోని రెండవ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్లు కంటి వెలుగు కార్యక్రమాన్ని, బస్టాండ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. కంటి వెలుగుకు వచ్చే వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని, వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అనంతరం బస్టాండ్ పనులను పరిశీలించారు. త్వరలో నూతన బస్టాండ్ ఏర్పడుతున్న దృష్ట్యా బస్టాండ్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సదరు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మ శ్రీకాంత్, అల్లం శ్రీను, నీల కంఠం, బీఆర్ఎస్ నాయకులు పోచయ్య, తిరుపతి, నునుగొండ శ్రీను, బీజేపీ నాయకులు విద్యాసాగర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు..

పెద్దకొడప్‌గల్ : మండలంలోని కుభ్యానాయక్ తండాలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ నానక్ సింగ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి కండ్ల అద్దాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేవన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నానక్ సింగ్, ఎంపీటీసీ సాయిరాం, పంచాయతీ సెక్రెటరీ శివాజీ, వైద్య బృందం, పాఠశాల ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.



సదాశివనగర్ : కంటివెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

- ఎంపీపీ అశోక్ పటేల్

నవతెలంగాణ-బిచ్కుంద

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తూ రైతు సేవా సహకార సంఘాల అభివృద్ధి చేసి రైతులను ఆదుకుంటున్నారని ఎంపీపీ అశోక్ పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ప్రాంగణంలో 36 లక్షల సహకార సంఘం నిధులతో 500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం పనులను అధ్యక్షులు శ్రీహరి బాలాజీతో కలిసి ఎంపీపీ అశోక్ పటేల్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ.. రైతులకు సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేసి రైతులు పండించిన పంటలను ప్రభుత్వం గిట్టుబాటు కల్పిస్తూ కొనుగోలు చేసి రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెటి ఆదుకుంటున్నామన్నారు. అధ్యక్షులు శ్రీహరి బాలాజీ మాట్లాడుతూ.. 80లో నిర్మించిన గోదాం శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో నూతన గోదాం నిర్మాణం చేస్తున్నామని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు.



గోదాం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యాదవ రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బసవరాజ్ పటేల్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీహరిరాజు, టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు వెంకట్రావుదేశాయ్, సర్పంచ్ అరుణ్ కుమార్, ఉపసర్పంచ్ నాగరాజు, నాయకులు సంజు పటేల్, హాజీ బాలరాజ్, డైరెక్టర్లు శివరాజ్, చంద్రకాంత్ పటేల్, శంకర్ నాయక్, దర్బల్ సంజు, సీఈవో శ్రావణ్, సిబ్బంది, రైతులు ఉన్నారు.

ఎస్సీ రుణాల చెక్కులు పంపిణీ



ఎస్సీ రుణాల చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-బోధన్

ఎస్సీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకానికి సంబంధించిన రుణాల చెక్కులను బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుద్దె సావిత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బోధన్ ఉమ్మడి మండలంలోని మంధర్న, అమ్దాపూర్, భండార్‌పల్లి, ఎరాజ్‌పల్లి, ఊట్‌పల్లి, ఖాజాపూర్, హూన్స గ్రామాలకు చెందిన అర్హులైన ఎస్సీ లబ్దిదారులకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన స్వయం ఉపాధిలో భాగంగా మంజూరైన చెక్కులను పంపిణీ చేసినట్టు ఆమె తెలిపారు. ప్రభుత్వం అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రూ.50,000 చొప్పున 9 మంది లబ్దిదారులకు మొత్తం రూ.4.80లక్షల రుణాల మంజూరు అయ్యాయని అన్నారు. ఈ రుణాల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్, ఎంపీఓ మధుకర్, ఏఎంసీ వైస్ చైర్మెన్ షకీల్, నాయకులు సాయిలు, గంగాధర్, రాములు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

- ఎంపీపీ గాల్‌రెడ్డి

నవతెలంగాణ-భిక్కనూర్

గ్రామాలను అభివృద్ధి చేయడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని ఎంపీపీ గాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మోటాటిపల్లి గ్రామంలో ఎంపీపీ, సర్పంచ్ మోటాటి రాజేశ్వరి రాజిరెడ్డితో కలిసి అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, సర్పంచ్ మాట్లాడుతూ.. ఎన్ఆర్ఈజీఎస్ రూ.20 లక్షల నిధుల ద్వారా నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం, రూ.10లక్షల నిధులతో సీసీ రోడ్లు, ఎమ్మెల్యే నిధులు రూ.3లక్షల 20వేలతో పాల కేంద్రం అభివృద్ధి, ఎంపీటీసీ నిధులు రూ.3లక్షలతో డ్రయినేజీ నిర్మాణం పనులు ప్రారంభించనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దయారి సాయిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకటరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వంగేటి నర్సారెడ్డి, రాజిరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీను, వీడీసీ అధ్యక్షులు బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వాసరి సావిత్రి



బాధ్యతలు చేపడుతున్న సావిత్రి రమేష్

నవతెలంగాణ-పిట్లం

మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వాసరి సావిత్రి రమేష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు, వ్యాపారస్తులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. గత చైర్మన్ పదవీకాలం డిసెంబర్ 23తో పూర్తి కావడంతో ప్రభుత్వం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఓసీ మహిళకు రిజర్వుడ్ అయినా బీసీ కుల అగ్రనేత (బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు) వాసవి రమేష్ సతీమణి పేరును ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఖరారు చేయడంతో చైర్మన్ పదవి దక్కింది. ఎమ్మెల్యే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నందున నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారాన్ని త్వరలో నిర్ణయించనున్నట్టు కమిటీ అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత విజయ్, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నారం వెంకటరామిరెడ్డి, బాబు సింగ్, మాజీ జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, ఇంచార్జి సెక్రెటరీ విట్టల్, డీఈవో విట్టల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ఇస్లాంపుర కాలనీలోని ఏఎస్ఆర్ రైస్‌మిల్‌పై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు తహసీల్దార్ రామ్మోహన్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. రైస్‌మిల్ ద్వారా కాలనీలోని చిన్నారులు, పెద్దలు దుమ్ము ధూళీతో అస్తమా వ్యాధికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాలనీవాసులు ఇలానే తహసీల్దార్, హైదరాబాద్ ఉమెన్స్ రైట్స్, ఆయా శాఖల అధికారులకు వినతిపత్రాలు అందజేయడంతో స్పందించిన అధికారులు కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినప్పటికీ రైస్‌మిల్ యాజమాన్యం అదే తంతు సాగిస్తున్నారని, ఇకనైనా సంబంధిత అధికారులు పరిశీలించి రైస్‌మిల్లును శాశ్వతంగా మూసివేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అజీమ్, రబ్బాని, మోహిసిన్, జిలాని, ముజిబ్, ఇబ్రహీం, సయ్యద్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రోడ్డు విస్తరణకు హద్దులు మార్క్ చేసిన అధికారులు

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలోని ప్రధాన రహదారిని నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం కోసం ఆర్అండ్‌బీ అధికారులు శుక్రవారం హద్దులు మార్క్ చేశారు. రూ.12 కోట్ల నిధులతో 1.7 కిలోమీటర్లు నాలుగు వరుసలో రోడ్డు విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని, ఈ టెండర్లను పీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ దక్కించుకుందని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం చింతలగల్లి గుర్రపు బొమ్మ నుంచి గరుడ దాబా వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్టు వివరించారు. రోడ్డు మధ్యలో నుంచి ఇరువైపులా 50 ఫీట్ల చొప్పున హద్దులు నిర్ణయించి 50 ఫీట్ల లోపల ఇండ్లు నిర్మించిన వారికి గ్రామపంచాయతీ ద్వారా త్వరలోనే నోటీసులు ఇవ్వనున్నటు తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు బాగా చదివితే ఉజ్వల భవిష్యత్తు

- సర్పంచ్ సంజీవులు

నవతెలంగాణ-తాడ్వాయి

విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తాడ్వాయి సర్పంచ్ సంజీవులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ విద్యార్థులకు జూనియర్ ఇంటర్ విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జీవితంలో అనేక రకాల సమస్య వస్తుంటాయని వాటిని అధిగమించి ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాట్లాడుతూ.. ప్రతియేటా తాడ్వాయి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, ఈసారి కూడా జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రత్యేకత చాటుకోవాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్న ఇక్కడి అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో విజేతలకు నోడల్ అధికారి షేక్ సలాం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ హుస్సేన్, అధ్యాపకులు సంతోష్, శ్రీనివాస్, వీరేశం, మల్లేశం, సతీష్ చంద్ర సరస్వతి, శ్రీకాంత్, కవిత, సతీష్‌కుమార్, భాస్కర్, సిబ్బంది సోటేరియ నరసయ్య, గౌతమ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ సంజీవులు

గండి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-వర్ని

మండలంలోని జాకోరా గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గండి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని రాష్ట్ర యువ నాయకుడు, టీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ ఇంచార్జి పోచారం సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. పద్మశాలి సంఘం సభ్యుల పిలుపు మేరకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని గండి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన చేసిన మొక్కలు చెల్లించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఆయన్ను శాలువా కప్పి సన్మానించారు. టీఆర్ఎస్ కార్యకర్త పండరి ఐరన్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు గిరి, రుద్రూర్ మండలాధ్యక్షులు పత్తి లక్ష్మణ్, వైస్ ఎంపీపీ నాట్కరి సాయిలు, సీనియర్ టీఆర్ఎస్ నాయకులు, జాకోరా సర్పంచ్ గోదావరి గణేష్, ఎంపీటీసీ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పైప్‌లైన్ మరమ్మతు పనులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలో గిద్ద హరిజనవాడ రహదారి నుంచి గ్రామపంచాయతీ వైపు గత రెండు రోజుల క్రితం నుంచి మంచినీటి సమస్య ఉన్న విషయం తెలిసిందే. దీంతో 4 ఫీట్ల లోతులో మంచి నీటి పైప్ లైన్ ఉన్న కారణంగా గ్రామపంచాయతీ సిబ్బంది రెండు రోజుల నుంచి మంచినీటి సమస్య పరిష్కార పనుల్లో భాగంగా పైప్‌లైన్ మరమ్మతు పనులు చేపడుతున్నారు. వాటర్ ట్యాంక్ నుంచి వచ్చే పైపులైను పాత ఎన్‌హెచ్ 7 రహదారి కింది భాగం నుంచి ఉన్న కారణంగా నీటి సమస్య పరిష్కరించడం ఆలస్యం అవుతుందని, త్వరలోనే నీటి సమస్యను పరిష్కరించి, కాలనీవాసుల ఇబ్బందులు తీరుస్తామని సర్పంచ్ తునికి వేణు, ఉప సర్పంచ్ నరేష్, కార్యదర్శి సదాశివ తెలిపారు.

మాక్లూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ కిరణ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను తనికిచేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి రోజు పెట్రోలింగ్ నిర్వహించాలని, కొత్త వ్యక్తులను తనిఖీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై యాదగిరి గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



అభివృద్ధి పట్టని ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-గాంధారి

ఎమ్మెల్యే సురేందర్‌కు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మదవపల్లి, జువ్వాడి, గుడిమెట్, కరాక్ వాడి, భూర్గుల్, సోమ్లనాయక్ తండా, బొప్పజివాడి, తిమ్మాపూర్, రాంపూర్ గడ్డ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడో పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కమెల్లి బాలరాజు, నాయకులు మోహన్ నాయక్, మదర్, లైన్ రమేష్, వెంకట్‌రెడ్డి, సంగెంరాజు, జశ్వంత్ గౌడ్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

- రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి
- అడవిపంది అడ్డురావడంతో మరొకరు

నవతెలంగాణ-లింగంపేట్/ఆర్మూర్

రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన వీఆర్ఏ మర్రి మల్లేశం కుమారుడు రుత్విక్ వర్ధన్ (19) వరంగల్‌లోని నీట్‌లో 3వ సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్నాడు. గురువారం అర్ధరాత్రి వరంగల్‌లో ఆటో బైక్ ఆక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. చేతికి వచ్చిన కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

ఆర్మూర్ :మండలంలోని మిర్దపల్లి గ్రామానికి చెందిన ఓవ్యక్తి బైకు అదుపుతప్పి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు వివరాల ప్రకారం.. ఏనుగు సాయన్న 42 గురువారం రాత్రి బైక్ పై ఆర్మూర్ నుండి మిర్దాపల్లి గ్రామానికి వెళ్తున్నాడు. శివారులోని 63 నంబరు జాతీయ రహదారి రోడ్డుపై అకస్మాత్తుగా పంది రావడంతో దానిని తప్పించే క్రమంలో బైకు అదుపుతతప్పి కింద పడగా తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కూతురు ఉన్నారు. మృతుడి భార్య ఏనుగు పద్మ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



రుత్విక్ వర్ధన్ (ఫైల్)

శక్కర్‌నగర్ మీదుగా నర్సాపూర్‌కు బస్సు నడపాలని వినతి

నవతెలంగాణ-బోధన్

ప్రయాణికుల సౌకర్యార్థం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ మీదుగా నర్సాపూర్‌కు బస్సు నడపాలని కోరుతూ కౌన్సిలర్ ధూప్‌సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం డిపో మేనేజర్ స్వామికి వినతిపత్రం అందించారు. కౌన్సిలర్ విన్నపానికి స్పందించిన డీఎం స్వామి స్వయంగా వెళ్లి శక్కర్‌నగర్ వయా నర్సాపూర్ రోడ్డును, బస్సు రూట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు ఉస్మాన్, సాగర్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బోర్‌వెల్‌కు భూమిపూజ



భూమిపూజల చేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోగల జేపీ కాలనీలో దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో జడ్పీటీసీ నిధులతో బోర్ వెల్ కు శుక్రవారం జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి దంపతులు ఎంపీపీ సామ పద్మ వెంకట్ రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు నాయకుడు పద్మ, ఉప సర్పంచ్ బ్రమ్మదండి సువర్ణ లింగం, గ్రామాభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు ముస్కు నర్సయ్య, టి.సాయన్న, దుర్గామాత భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

దర్శకుడు విశ్వనాథ్‌కు ఘన నివాళి



విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాలవేస్తున్న సిద్ధయ్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

చలనచిత్ర దర్శకుడు కె విశ్వనాథ్ మరణం పట్ల గురువారం స్థానిక మురుతినగర్లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో కళాతపస్వి కే. విశ్వనాథ్ మరణం పట్ల సంతాప సభ నిర్వహించారు. ముందుగా విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి యన్. సిద్ధయ్య ముట్లాడుతూ.. విశ్వనాథ్ చలనచిత్ర దర్శకుడిగానే కాకుండా ఒక సంఘ సంస్కర్తగా, సాహితీ మూర్తిగా, కళాతపస్విగా విభిన్న కోణాలతో దర్శించవచ్చని అన్నారు.. అనంతరం టీ. కేశవ కుమార్ మాట్లాడుతూ కళల్లో 64 కళలు అని చెపుతున్నప్పటికి ప్రధానంగా చలన చిత్రాలత 24 కళలతో చిత్ర - నిర్మాణం జరుగుతుందని తెలిపారు. విశ్వనాథ సినిమాలలో ఇవన్నీ పరిపుష్టంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ సినిమాలలోని పాటలను అంధవిద్యార్థులు పాడారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ మనసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ యస్ జోతి, స్నేహ సొసైటి గవర్నింగ్ బాడి మెంబర్ యస్.వి. సోమశ్వర్లు, మ్యూజిక్ టీచరు సునీత, దివ్యాంగబాలలు, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ఇనాయత్‌నగర్ సర్పంచ్ నూనవత్ లస్కర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నూనవత్ లస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇనాయత్ నగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరాన్ని సర్పంచ్ లస్కర్ ముఖ్య అతితిగాపాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం కంటి సమస్యలు లేని తెలంగాణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు అవసరమైతే కంటి ఆపరేషన్‌లు కూడా చేస్తారని తెలిపారు. అనంతరం సర్పంచ్ లస్కర్ కంటి పరీక్షలు చేయించుకోని శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వివేక్, డాక్టర్ సుప్రియా కంటి పరీక్షలు నిర్వహించారు. నాలుగు రోజుల పాటు కంటి వెలుగు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని హెచ్ఇవో సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎం అమృత, డిఇవో పరుశురాం, విశాల, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పరుగు పందెంలో గోల్డ్ మెడల్

శ్రీకాంత్‌ను అభినందించిన గ్రామస్తులు



శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న చైతన్య యువజన సంఘం సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

5వ నేషనల్ మాస్టర్ గేమ్స్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 200 మీటర్ల పరుగు పందెం పోటీల్లో నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన అవాల శ్రీకాంత్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను మండల కేంద్రానికి చెందిన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె. గంగాధర్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మరిన్ని పంకాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చైతన్య యువజన సంఘం ఛైర్మన్ నూనుగొండ అంజయ్య, అధ్యక్షులు గద్దల గంగారాం, యువజన సంఘం సభ్యులు టి.సాయన్న, గోపీనాథ్, చిన్న బాల్ రాజ్, రాంరాజ్, దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు..

అదనపు గదుల నిర్మాణానికి తీర్మానం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కాశీ నారాయణ అధ్యక్షతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులతో సాధారణ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కాశీ నారాయణ మాట్లాడుతూ.. సబ్‌యార్డ్ అయిన నాగిరెడ్డిపేట్‌లో వే బ్రిడ్జ్ నిర్మాణం చేస్తామని, ఎల్లారెడ్డి మార్కెట్ యార్డులో 12 దుకాణాలు నూతనంగా ఏర్పాటు చేయడానికి అదేవిధంగా లింక్ రోడ్డుల నిర్మాణం ఏర్పాటుకు, ఎల్లారెడ్డి పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు నిధులు కేటాయించాలని, మూడు మండలాల్లో పశు వైద్య శిబిరం ఏర్పాటుకు సభ్యులు అందరం తీర్మానం చేసినట్టు తెలిపారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు సిద్ధిరామ్‌రెడ్డి, సభ్యులు మల్లారెడ్డి, డివిటి కిష్టయ్య, ఎగుల నర్సింహులు, గుల విట్టల్, ఫతీయొద్దీన్, వహబొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచులు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని వివిధ గ్రామాల్లో చేసిన ఎన్ఆర్ఈజీఎస్, సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించినందుకు శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డిని వివిధ గ్రామాల సర్పంచులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పిప్రి ఉప సర్పంచ్ ఆశాపురం దేవి శ్రీనివాస్ రెడ్డి, సుర్బిర్యాల్ సర్పంచ్ సట్లపల్లి సవిత గణేష్, ఆలూరు ఎంపీటీసీ మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చలాన్ ఉంటే.. బైక్ లాక్కెళ్తారా..?

- ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్

చలాన్‌లు ఉంటే బైక్ లాక్కుంటారా అని ప్రశ్నిస్తూ పలువురు నిజామాబాద్‌లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. నగరంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఎడపల్లికి చెందిన అబ్బయ్య తన భార్యకు అనారోగ్యంగా ఉండటంతో ఆస్పత్రికి వెళ్తుండగా.. పోలీసులు ఆపి పత్రాలు పరిశీలించారు. కాగా చలాన్‌లు ఉండటంతో వాటిని కడితేనే బైక్ ఇస్తామని, లేకుంటే స్టేషన్‌కు తరలిస్తామని చెప్పినట్టు బాధితుడు ఆరోపించాడు. తన భార్య మెడిసిన్ కోసం వచ్చానని తరవాత కట్టుకుంటానని, హాస్పిటల్ ఖర్చులకు మాత్రమే డబ్బులున్నాయని బతిమిలాడాడు. అయినా పోలీసులు బైక్‌ను 1వ టౌన్‌కు తరలించడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ స్టేషన్‌కు వెళ్లి ధర్నా చేపట్టారు. పోలీసులకు బైక్ సీజ్ చేసే అధికారం లేదని నినాదాలు చేశారు. ట్రాఫిక్ సిఐ స్పందించి 100 రూపాయాల చలన్ కట్టించుకొని బాధితుల బండి ఇచ్చి ధర్నా విరమింపజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న ఆకుతోట మహేందర్‌కు మంజూరైన రూ.30వేల చెక్కును సర్పంచ్ లక్ష్మీ రాజలింగం, ఎంపీటీసీ కోడూరి సాయగౌడ్, మంజుల రాములుతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సతీష్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోల్కొండ రాములు, రాజలింగం, బ్రహ్మచారి, శ్రీనివాస్, రాకేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఊరపండుగ



నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పడంపల్లి, బస్వాపూర్ గ్రామాల్లో బారడీ పోచమ్మ ఊర పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు పడంపల్లి గణేష్ పటేల్, బస్వాపూర్ రవిపటేల్ గ్రామస్తులకు బారడీపోచమ్మ గుడి వద్ద ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు ఇంటింటికి బోనాలను తీసి ఊరేగింపుగా భాజాభజంత్రీలతో శోభాయమానంగా ఎత్తుకుని నైవేద్యాలు గుల్లలో నింపి వనభోజనాలు చేసి గ్రామదేవతలు సమర్పించారు.

పండ్లు పంపిణీ

నవతెలంగాణ-పిట్లం

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండలం లోని దూపల్లి గ్రామంలో సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షులు శేష గారి భూమారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన రుక్మాబాయి రూ.36,000, అహమ్మదీ భానుకు రూ.24,000 విలువ గల చెక్కులను అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్ యాదవ్, డాక్టర్ శంకర్, కార్యదర్శి సీహెచ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న సర్పంచ్

మైబాపూర్‌లో ఉపాధిహామీ టీఏ కోసం తీర్మానం చేయండి

- ఎంపీడీవో నరేష్

నవతెలంగాణ-జుక్కల్

మైబాపూర్ గ్రామంలో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ నియమాకం గురించి గ్రామసభపెట్టి తీర్మానం చేయాలని ఎంపీడీవో నరేష్ పేర్కొన్నారు. శుక్రవారం మైబాపూర్‌లో ఉపాధిహామీ ఏపీవో సవిత, సర్పంచ్ జాదవ్ సంజీవ్‌తో కలిసి గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సమస్యల గురించి ఆరా తీశారు. రాబోయేది ఎండకాలం కావడంమతో నీటి సమస్యలు లేకుండా ముందస్తుగా గుర్తించి పరిష్కరించాలని జేపీఎస్‌ను ఆదేశించారు. అదేవిధంగా బంగారుపల్లి జీపీని ఎంపీవో యాదగిరి పల్లెప్రకృతి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ సంజీవ్, జేపీఎస్, బీఆర్ఎస్ నాయకుడు జాదవ్ శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లిల్లీపుట్ పాఠశాలలో హెల్పర్స్‌డే

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లిలోగల లిల్లీపుట్ పాఠశాలలో హెల్పర్స్‌డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ వృత్తుల వేషాధారణలతో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. వృత్తుల పవిత్రమైనవని, ప్రతి వృత్తిని గౌరవించాలని అన్నారు. ప్రతి వృత్తి నైపుణ్యంతో కూడుకున్నదని, వత్తిలో ఎంతో శ్రమదాగి ఉందని, సమాజాభివృద్ధికి ప్రతి వత్తి అవసరమేనని తెలిపారు. దేహానికి అవయవాలు ఎంత ముఖ్యమో సమాజ అభివృద్ధికి ప్రతి వత్తి అంతేనని ఆయన పేర్కొన్నారు. మంచి విద్యనభ్యసించి మంచి వృత్తులలో స్థిరపడాలని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులు, సెంట్రల్ లైటింగ్ పనులు పరిశీలన



పనులను పరిశీలిస్తున్న సర్పంచ్, డీసీసీబీ డైరెక్టర్

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మెయిన్ రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను, సెంట్రల్ లైటింగ్ నిర్వహణ పనులను గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్‌లో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ.. పనులు నాణ్యతతో చేపట్టాలని, పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, ఎంపీటీసీ సభ్యులు పత్తి శ్రీనివాస్, నాయకులు జింగురు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు విద్యార్థులను ప్రోత్సహించాలి

- వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఉన్నత విద్య కోసం విద్యార్థులను ప్రోత్సహించాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవిందర్ అన్నారు. ప్రైవేట్ డిగ్రీ కాలేజీ మేనేజ్మెంట్ అసోసియేషన్, టీయూ ప్రెసిడెంట్ ఏ.హరిప్రసాద్ అధ్వర్యంలో సభ్యులు శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ గుప్త ను వి సి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో వైస్ ఛాన్సలర్ కమిటీ సభ్యులకు శుభాకంక్షలు తెలిపి డైరీ, క్యాలెండర్ అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ మేనేజ్మెంట్ సభ్యులు తమ తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి విద్యను అందించాలని, వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని , ఉన్నత చదువులు చదవడానికి ప్రోత్సహించాలని తెలిపారు. కలిసిన వారిలోప్రైవేట్ డిగ్రీ కాలేజీ మేనేజ్మెంట్ అసోసియేషన్, టీయూ ప్రెసిడెంట్ ఏ.హరిప్రసాద్, (ఎస్‌వి డిగ్రీ కళాశాల నిజామాబాద్), జనరల్ సెక్రెటరీ జి. సంజీవరెడ్డి (విజేత డిగ్రీ కాలేజ్-ఆర్మూర్), అసోసియేట్ ప్రెసిడెంట్ (వి. శ్రీనివాస్ రెడ్డి-ఎస్ఎస్ఎల్-డిగ్రీ కాలేజ్, బాన్సువాడ,), ట్రెజరర్ ఏ.దత్తాద్రి, (ఎస్ఆర్ఆర్ఎస్‌కె డిగ్రీ కళాశాల) తదితరులు ఉన్నారు.



వీసీని సన్మానిస్తున్న కళాశాలల యాజమాన్యం